క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు గాయాలు

మెళియాపుట్టి: మండలంలోని సుందరాడ గ్రామానికి చెందిన ఉపాధి క్షేత్రసహాయకుడు బిజయ్ పండి గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఇంటి అవసరాల కోసం సరుకులు కొనుగోలు చేయడానికి ద్విచక్రవాహనంపై పాతపట్నం వెళ్తున్నారు. పాతపట్నం వైపునుంచి టిప్పర్ వేగంగా రావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు పాతపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం

జలుమూరు: పెద్దదూగాంలో రూ.56 లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగు నీటి కుళాయిల పనులను ఎంపీపీ వాన గోపి గురువారం ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సర్పంచ్ తర్ర మాధవి, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, దామ మన్మథరావు, మూకల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు సరుబుజ్జిలిలో స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: మండలంలోని పలు గ్రామాల్లో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం పర్యటించనున్నట్లు స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు చిగురువలస, వెన్నెలవలస గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం పెద్దసవలాపురం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: గ్రామాల్లో గడపగడపకు నిధులతో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. జమ్ము పంచాయతీ పొన్నాడపేటకు గడపగడపకు నిధులు రూ.20 లక్షలతో నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. గ్రామంలోని మురుగునీటి కాలువ సమస్య, తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కోవర్టు వెళ్లిపోయాడు..



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్

పొందూరు: దల్లిపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీలో ఉంటూ టీడీపీకి అనుకూలంగా వ్యవహరించిన బడి రఘురామ్‌రెడ్డిని పక్కన పెట్టేశామని పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్ కుమార్ తెలిపారు. కొంచాడ గ్రామంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా పనిచేశాడన్నారు. దల్లిపేటలో వైఎస్సార్‌సీపీకి బలమైన నాయకత్వం ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో సుమారు 400 ఓట్లు, ఎంపీటీసీకి 800 ఓట్లు మెజార్టీ వచ్చిందని గుర్తుచేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, రాష్ట్రవాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, సర్పంచ్ అనూరాధ, నాయకులు పెయ్యల తవిటిరాజు, కాళ్లకూరి బాబూరావు పాల్గొన్నారు.

వనరుల కేంద్రం ప్రారంభం

హిరమండలం: మండలంలోని గులుమూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ప్రకృతి వ్యవసాయ జిల్లా అడిషనల్ డీపీఎం ధనుంజరావు గరువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వనరుల కేంద్రంలో వ్యవసాయ సాగుతో పాటు పెరటి తోటలు పెంపకంలో వినియోగించే కషాయాలు, ద్రావణాలు, కూరగాయల విత్తనాలు, జిగురుపూసిన పసుపు అట్టలు, లింగాకర్షణ బుట్టలు, స్ప్రేయర్లు, డ్రమ్ములు వంటివి అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్పీ రాములమ్మ, వీఓ బి.ధనలక్ష్మి, ఐసీఆర్పీ వెంకటరత్నం, తేజమ్మ, రైతులు పాల్గొన్నారు.

వంట పాత్రల పంపిణీ

బూర్జ: మండలంలోని కళపర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో వంట ఏజెన్సీలకు గ్రామ సర్పంచ్ బిర్లంగి వరహాలునాయుడు ఆధ్వర్యంలో వంట పాత్రలు గురువారం పంపిణీ చేశారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా ఆదుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాగోలు జగదీష్ కుమార్, పేరెంట్స్ విద్యా కమిటీ చైర్మన్ కృష్ణారావు, విలేజ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ వ్యాపారి సాయిరాం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంతో గ్రామాలు జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో హోరెత్తాయి. ప్రజలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా గురువారం ఈ కార్యక్రమం ప్రారంభించారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు వివరించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాలు, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, మేలు జరిగితేనే వచ్చే ఎన్నికల్లో ఓటువేసి, గెలిపించాలని కోరారు. ఏ ఇంటికి వెళ్లినా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కావాలని కోరుకుంటున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పొందూరు: పొందూరులో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: బజారు కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: పాతపట్నం సచివాలయం-1 వద్ద సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: జలుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



మెళియాపుట్టి: మెళియాపుట్టిలో మాట్లాడున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పోలాకి: పోలాకిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట గ్రామ సచివాలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: హిరమండలంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: సారవకోటలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఆమదాలవలస రూరల్: కణుగులవలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం



ఆమదాలవలస: కృష్ణాపురం వార్డు సచివాలయంలో సంక్షేమం పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: సరుబుజ్జిలిలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కొత్తూరు: కొత్తూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: బూర్జలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పాతపట్నం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని చంద్రయ్య కాలనీ, కాగువాడ గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు, వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, సర్పంచ్‌లు నల్లి జగదీశ్వరరావు, అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ అమర ఉష, శ్రీను, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా..

నరసన్నపేట: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నామని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ అన్నారు. జమ్ము సచివాలయ పరిధిలోని శివారంపురం, గడ్డెయ్యపేట, రావాడపేట, దళమంతుపురం, పొన్నాడపేటల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నరసన్నపేటలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను గెలిపించాలని, సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింత రామారావు, జమ్ము సర్పంచ్ వాన గోవిందరావు, పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, కనపల శేఖరరావు, వైశ్యరాజు కేశవరావు, బొబ్బాది ఈశ్వరరావు, రమణ సాహు, బుద్దల రాజశేఖర్, పాగోటి భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం: కాగువాడలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

అభివృద్ధి పనుల పరిశీలన

పోలాకి: మండలంలోని పలు అభివృద్ధి పనులను వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య గురువారం పర్యవేక్షించారు. గుల్లవానిపేటలో సామాజిక భవనం, పిన్నింటిపేటలో కలాసీ విశ్రాంతి భవనం ప్రారంభించేందుకు ఏర్పాట్లుపై స్థానిక నాయకులు, అధికారులతో మాట్లాడారు. నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న సచివాలయ భవనాలు, వివిధ తాగునీటి పథకాలు, రోడ్లు, డ్రైనేజీ పనులపై సమీక్షించారు. పార్టీ సీనియర్ నాయకుడు సంపతిరావు రామన్నను పరామర్శించారు. మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, చింతు రాఘవరావు, కల్లేపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



గుల్లవానిపేటలో సామాజిక భవనాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ కృష్ణచైతన్య

చట్టాలపై అవగాహన అవసరం

నరసన్నపేట: ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని, ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరసన్నపేట కోర్టు ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి డి. శ్రీభరణి అన్నారు. మండలంలోని పెద్దబొరిగివలసలో గురువారం న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భార్యాభర్తల వివాదాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవాలని, తొందర పాటుతో కోర్టుల్లో కేసులు వేసుకోవద్దని సూచించారు. అపరచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నరసన్నకోర్టు ఏపీపీ గొండు సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు బగ్గు జగదీశ్వరి, న్యాయవాది ధర్మాన వెంకటరమణ, సర్పంచ్ పొన్నాన ప్రసాద్, ఎస్ఐ వై.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో..

ఆమదాలవలస: క్షణికావేశంలో నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్‌పర్సన్, ఆమదాలవలస జ్యూడిషియల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమదాలవలస కోర్టు ఆవరణలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. ఏపీపీ విజయలక్ష్మి, ఏజీపీ ఎస్.గోవిందరావు, సీనియర్ న్యాయవాదులు టి.అన్నంనాయుడు, కె.త్రినాథరావు, బి.సీతారాం, ఎస్.ప్రసాదరావు పాల్గొన్నారు.



నరసన్నపేట: మాట్లాడుతున్న ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి శ్రీభరణి

‘వై ఏపీ నీడ్స్ జగన్’ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: నియోజకవర్గంలో నిర్వహిస్తున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ముఖ్యులు, సచివాలయం సెక్రెటరీలతో మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తారన్నారు. గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్, చర్చా వేదికలు ఉంటాయన్నారు. సచివాలయాల వద్ద రియల్ బోర్డులు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వర రావు, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, పొడుగు శ్రీను, బోర చిన్నంనాయుడు, దుంపల చిరంజీవి, మామిడి రమేష్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శ్రీముఖలింగంలో రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని గురువారం ప్రారంభించారు. గ్రామాల్లోనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయండి

ఈ నెల 15న నరసన్నపేటలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, మండల సలహాదారు పైడి విఠల్‌రావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, స్థానిక సర్పంచ్ టి.సతీష్, ఎంపీటీసీ సభ్యుడు కె.హరిప్రసాద్, స్థానిక నాయకులు బసవ వెంకట రమణ, లాడి రమేష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, బగ్గు లక్ష్మణరావు, మెండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో అదనపు ఆదాయం

ఎల్.ఎన్.పేట: గిరిజనులకు కొండ పోడు పంటలతో పాటు అదనపు ఆదాయం పొందేందుకు వీలుగా చేపలను పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని చొర్లంగి, కొత్తవలస, గోలుకుప్ప, గార్లపాడు, కొత్తబాలేరు, జంబాడ, కొత్తగూడ, బిడ్డికిపేట తదితర గిరిజన గ్రామాలకు చెందిన 26 సాగునీటి చెరువుల్లో పెంచేందుకు వీలుగా 36,500 చేప పిల్లలను గురువారం పంపిణీ చేశారు. సీతంపేట ఐటీడీఏ ద్వారా ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు–గిరిజన ఉప ప్రణాళిక పథకం 2021–22 సంవత్సరానికి సంబంధించి పంపించిన ప్రతిపాదనల ద్వారా చేప పిల్లలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. డ్వామా ఏపీడీ పంచాయది రాధ, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, ఈఓపీఆర్డీ పద్మజ, ఉపాధి హామీ పథకం ఏపీఓ వి.శ్రీదేవి, మత్స్యశాఖ ఏఐఎఫ్ ముసలినాయుడు, గ్రామ సచివాలయ మత్స్యశాఖ సహాయకులు ఐ.శ్రావ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సవర అనపయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్.ఎన్.పేట: చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఏపీడీ, తదితరులు

వెన్నెలవలసలో..

సరుబుజ్జిలి: చేపల పెంపకం వల్ల గిరిపుత్రులకు మరింత ఆదాయం వృద్ధి చెందుతుందని ఎంపీడీఓ పీపీ మురళీమోహన్‌కుమార్ తెలిపారు. ఐటీడీఏ ద్వారా అందించిన ఉచిత చేప పిల్లలను వెన్నెలవలస గిరిజనులకు గురువారం పంపిణీ చేశారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఉపాధి ఏపీఓ పార్వతి, వెలుగు ఏపీఓ కమలకుమారి పాండ్యన్, సచివాలయం కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం

జలుమూరు: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నగిరికటకంలో జేసీ ఎం.నవీన్‌తో కలిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర పెంచిందన్నారు. జేసీ నవీన్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని సివిల్ సప్లయ్ డీఎం శ్రీనివాసరావుకు ఆదేశించారు.

ఎల్.ఎన్.పేట: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయటం జరుగుతుందని జేసీ ఎం.నవీన్ అన్నారు. మండలంలోని చిన్న కొల్లివలస రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం ధాన్యం కొనుగోలుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఏఓ పైడి లతశ్రీ పాల్గొన్నారు.

కొత్తూరు: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు సిబ్బంది, వీఆర్వోలు, వీఏఏలకు జేసీ నవీన్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. పక్క రాష్ట్రం ఒడిశా నుంచి ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ సప్లయ్ డీఎం కె.శ్రీనివాసరావు, ఏడీఏ రాజగోపాలరావు, తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీఓ ఎం.పావని పాల్గొన్నారు.

హిరమండలం: ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని జేసీ ఎం.నవీన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధి కారులకు గురువారం శిక్షణ నిర్వహించారు. రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, ఎంపీడీఓ బి.శైలజ, ఏఓ బి.సంధ్య, డీటీ వెంకటరావు పాల్గొన్నారు.



జలుమూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్, జేసీ నవీన్

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

నరసన్నపేట: వరితో పోల్చితే ఆయిల్‌పామ్ పంటతో నిఖర ఆదాయం బాగుంటుందని వ్యవసాయ శాఖ నరసన్నపేట ఏడీ రవీంద్ర భారతి అన్నారు. ఉర్లాం రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి అధ్యక్షతన రైతులకు ఆయిల్ పామ్ సాగుపై గురువారం అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు, వచ్చే ఆదాయం, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు వివరించారు. నరసన్నపేట ఏపీఓ యుగంధర్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుకు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేశారని తెలిపారు. రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఏఓ కె.సునీత, వైఎస్సార్ సీపీ నాయకుడు నడిమింటి శాంతారావు, పంచాయతీ కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు.